సాక్షి

# 6 నుంచి 'పెప్‌స్కాన్-2015'

లక్ష్మీపేట : ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణంపై ప్రీ ఇంజినీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఎస్ఐ) ఆధ్వర్యంలో మార్చి 6,7 తేదీల్లో పెప్‌స్కాన్ 2015 పేరుతో సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పీ సూర్యప్రకాష్ చెప్పారు. మహాత్మాగాంధీ రోడ్డులోని హోటల్ గేట్ వేలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వ విద్యాలయంలో నిర్వహించే ఈ సదస్సుకు 300 మంది హాజరవుతారన్నారు.